జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం, ఏప్రిల్ 6, 2026 పేజీలు:9





## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా లో ఆరోగ్య వారోత్సవాల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఆదేశించారు.

ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్, ఇతర శాఖల అధికారులతో




## బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా ముందుకెళ్లాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా

**గద్వాల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లాలోని సామాజిక సమస్యల పరిష్కారం,అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా



## బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను
# సాధిద్దాం
### మంత్రి జూపల్లి కృష్ణారావు



### సామాజిక న్యాయం కోసం
### అహర్నిశలు కృషి చేసిన
## మహానుభావుడు

-ఎస్పీ జానకి

- తెలంగాణ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు






# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా ముందుకెళ్లాలి

ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు,దేశ ఉప ప్రధానిగా సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ,జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వాతంత్ర్యం అనంతరం పలు శాఖల్లో కేంద్ర మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దేశంలోని సమస్యల పరిష్కారానికి తన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.మహనీయుల జీవిత చరిత్రలు నేటి పిల్లలకు,భవిష్యత్ తరాలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలు,వృద్ధులు,చిన్నారుల సంక్షేమం కోసం అన్ని వర్గాల నాయకులు కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు.విద్యాపరంగా వెనుకబడిన జిల్లాలో విద్యార్థుల డ్రాప్అవుట్ సమస్యను నిర్మూలించాలని తెలిపారు.సెన్సస్ ప్రక్రియలో భాగంగా మే మొదటి వారం నుంచి గృహ గణన చేపడుతున్నామని,వచ్చే ఏడాది జనాభా గణన నాటికి అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టాలని,చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించేందుకు కృషి చేయాలని అన్నారు.ప్రతి నెల చివరి శనివారం మండలాల వారీగా సివిల్ రైట్స్ డే నిర్వహిస్తామని,ఎక్కడైనా అంటరానితనం ఉంటే విజిలెన్స్ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంబేద్కర్ చౌరస్తా వద్ద నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు,అంబేద్కర్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తామని,ఇండోర్ స్టేడియం సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,స్వాతంత్ర్య ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పోరాడినట్లే,జిల్లాలోని సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలని కోరారు. సామాజిక సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ తరఫున పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.అంతకుముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్,ఎస్పీతో పాటు ఇతర అతిథులు,ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,డీఎస్పీ మొగిలయ్య,ఎస్సీ సంక్షేమ శాఖ ఈడి నుషిత,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం

కొల్లాపూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న బాబు జగజీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆదివారం రోజు బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యటక పురావత్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు సంకటి కురుమయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బోరెల్లి సంఘం మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మంద నరసింహ మాదిగ బాబు జగజీవన్ రావు జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు సమర్పించి, అనంతరం మీటింగ్స్ సభ ఏర్పాటు చేసి ఆ సభకు మంత్రి జూపల్లి కృష్ణారావును ఆహ్వానించగా. మంత్రి మాట్లాడుతూ.నవ భారత నిర్మాత, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని, బాబూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

సామాజిక న్యాయం అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో. ప్రజా ప్రతినిధులు. కౌన్సిలర్లు. ఎంఆర్పీఎస్ జిల్లా. మండల. గ్రామ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పునరుద్ధరణతో మహబూబ్ నగర్‌కు నూతన శోభ

## మురికి నీటి నిర్మూలనకు సమగ్ర ప్రణాళికలు -- విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్ నగర్ పట్టణ అభివృద్ధిలో భాగంగా చెరువుల పునరుద్ధరణతో పాటు మురికి నీటి నిర్మూలనకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎర్రగుంట ప్రాంతంలో అమృత్ 2.0 పథకం కింద ?202.42 లక్షల వ్యయంతో చెరువుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. పట్టణంలో మురికి నీరు నిల్వ కాకుండా ప్రత్యేక డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, మురుగు నీటిని బయటకు తరలించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు అర్బన్ లోకల్ బాడీల భాగస్వామ్యంతో మూడు స్థాయిల పరిపాలనా విధానంలో పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గతంలో ఎర్రగుంట పరిసర ప్రాంతం అస్తవ్యస్తంగా ఉండేదని, ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణంతో దేవాలయ పరిసర ప్రాంతం అభివృద్ధి చెంది ప్రజలకు సౌకర్యవంతంగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మురికి నీరు ఎర్రగుంట చెరువులోకి చేరకుండా దారి మళ్లించే చర్యలు చేపట్టామని తెలిపారు. ఎంపీ డీకే అరుణతో కలిసి ?2.02 కోట్లతో ఈ పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో అదనంగా ?4.75 కోట్లతో ఎర్రగుంట చెరువు సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి ప్రదేశాలు, హరిత వాతావరణం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సాయంత్రం సమయంలో సురక్షితంగా వచ్చి విశ్రాంతిగా గడిపే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అలాగే పెద్ద చెరువులోకి మురికి నీరు చేరకుండా నిరోధక చర్యలు చేపడుతున్నామని, పెండింగ్ పనులు త్వరలో



పూర్తిచేస్తామని చెప్పారు. అమృత్ పథకంలో భాగంగా ఎస్టీపీలు నిర్మాణం కూడా కొనసాగుతున్నట్లు తెలిపారు. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను త్వరలో పరిష్కరించి పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్ నగర్‌ను నెంబర్ వన్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత, కార్పొరేటర్ వెన్నెల రఘు, నాయకులు, శ్రవణ్ కుమార్, రమేష్, గోపాల్ యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

35

## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి నిర్వహించాలన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పనిచేసే ఫుడ్ హ్యాండ్లర్స్ కుక్స్ కి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. స్ట్రీట్ వెండర్స్ కి గుర్తింపు పత్రం, శిక్షణ ఇవ్వాలన్నారు. 7వ తేదీన న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 8వ తేదీ న సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా గర్భిణీల చెకప్, సి సెక్షన్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, లింగ నిర్ధారణ చట్టం గురించి వివిధ భాగస్వాముల తో ఐ డి ఓ సి లో వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. 9వ తేదీ న ఎయిడ్స్ అవేర్నెస్ రెడ్ రన్ వాక్ ౧దీ/౧×౧ హై రిస్క్ గ్రామాల్లో స్క్రీనింగ్, హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహార పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.10 వ తేదీ న హోమియోపతి అండ్ ఆయుష్ డే సందర్భంగా జిల్లా కేంద్రాల్లో యోగాడిమానిస్ట్రేషన్ ,హోమియోపతి మెడికల్ క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు. 11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను వివిధ విభాగాల బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని డిఎంహెచ్ఓ రవికుమార్ ను కలెక్టర్ ఆదేశించారు.

## సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో) బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త, జిల్లా ఎస్పీ దరావత్ జానకి కలిసి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొల్పేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తులు కాదు... సిద్ధాంతాలే ముఖ్యం"

మహమ్మదాబాద్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో): మహమ్మదాబాద్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో "దీనదయాళ్ ఉపాధ్యాయ శిక్షణ అభియాన్" శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. శిక్షణ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని నాయకులు సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాదరావు మాట్లాడుతూ వ్యవస్థలో వ్యక్తులు కాదు, సిద్ధాంతాలే ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త సేవా భావంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కురువ కృష్ణ, మండల అధ్యక్షుడు మూస నరసింహ, పవన్ కుమార్, నవీన్ కుమార్, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశానికి చిరస్మరణీయం

### : డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో)**
దేశ ఉప ప్రధానిగా, రక్షణ, కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ బహుజనుల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ



చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, రాజేందర్ రెడ్డి, అజ్మత్ అలీ, ఎండి తాహెర్, ప్రవీణ్ కుమార్, జే. చంద్రశేఖర్, గులాం జహీర్, పీర్ సాధిక్, అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో)**
మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్యం అనంతరం రక్షణ, కార్మిక, వ్యవసాయ వంటి ముఖ్య మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, దళితుల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు.



ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**
శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతిని నిర్వహించడం జరిగింది బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. 1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ



పరిషత్ సభ్యుడు. అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. మరీ ముఖ్యంగా అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు, భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ మంగళ లక్ష్మణ్ శశిరేఖశిరీష నిర్మల శ్రీదేవి నరసింహులు నరసింహ రఘురాంరెడ్డి మాణిక్య మరియు వెంకటేష్ పాల్గొన్నారు

## శ్రీ బాలాజీ స్కూల్‌లో ఫౌండర్ నరసింహకు ఘన సన్మానం



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో)**
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్నపేటలోని శ్రీ బాలాజీ స్కూల్‌లో విద్యాసంస్థ ఫౌండర్ నరసింహ పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు నరసింహకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. విద్యా రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి నరసింహ చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ పరమేశ్వరుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ పోరాటం ఆదర్శం : శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో)**
స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివక్ష రహిత సమాజం, సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ జీవితాంతం కృషి చేశారని తెలిపారు. ఆయన ఆలోచనలు, కార్యాచరణ నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. అంటరానితనం వంటి దురాచారాలు, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష పూర్తిగా నిర్మూలన అయ్యే దిశగా మనందరం కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కార్పొరేటర్లు శరత్ రెడ్డి, సత్యం, రమేష్ నాయక్, మధుమోహన్, సీనియర్ నాయకులు నరేష్, సిద్ధిక్, అనంత రెడ్డి, ప్రభాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో)** సెంబ్‌కార్ప్ సహకారంతో పీపుల్ ట్రీ ఫౌండేషన్ నిర్వహించిన ట్రైనింగ్ & ప్లేస్మెంట్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఆదివారం సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోలార్ టెక్నీషియన్, బ్యూటీ థెరపిస్ట్ కోర్సుల్లో 45 రోజుల శిక్షణ పూర్తిచేసుకున్న మొత్తం 210 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీఐ రిటైర్డ్ ప్రిన్సిపల్ శాంతయ్య, టీవో ఇస్మాయిల్, సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, మూన్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. సువర్ణ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పీపుల్ ట్రీ ఫౌండేషన్ ప్రతినిధులు శివకుమార్, పి. శర్వాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ నైపుణ్య శిక్షణ యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. శిక్షణ పొందిన వారు తమ నైపుణ్యాలను వినియోగించి స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల సిబ్బంది, పీపుల్ ట్రీ ఫౌండేషన్, మూన్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి





**నారాయణపేట నియోజవర్గం ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**
భారత దేశ మాజీ ఉప ప్రధాని, సమతా వాది బాబు జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. దేశ రాజకీయ రంగంలో అర్ధ శతాబ్దానికి అగ్రశ్రేణి నేతగా శాసనసభ్యత్వంతో మొదలుకొని దేశ ఉప ప్రధాని వరకు ఎన్నో పదవులను బాబు జగ్జీవన్ రామ్ పొందారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో మొదటి న్యాయ శాఖ, కార్మిక శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సంస్కరణలు అనిర్వచనీయం అన్నారు. ఆయన జయంతిని సమతా దినంగా నిర్వహించుకుంటామని చెప్పారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీధి దీపాల కింద కూర్చుని చదువుకున్న వారు మహానుభావులు అయ్యారని తెలిపారు. తాను ఇక్కడికి కొత్తగా వచ్చానని, జిల్లాలోని అన్ని వసతి గృహాలను సందర్శిస్తాననీ అన్నారు. విద్యతోనే తనకు కలెక్టర్ గా గుర్తింపు, గౌరవం వచ్చాయని, మనం అనుకుంటే ఏదైనా సాధించ వచ్చని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనకు నిరంతర కృషి చేయాలని సూచించారు. ఇష్టంతో నేర్చుకున్నది శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. వసతి గృహాలలో ప్రతీ వారం విద్యార్థులకు సందేశాత్మక సినిమాలను చూపించాలని, మూవీ క్లబ్ ను అన్ని వసతి గృహాలలో అమలు చేయాలన్నారు. అనంతరం వసతి గృహాల విద్యార్థినిలతో బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర గురించి ఉపన్యాసం చెప్పించారు. విద్యార్థిని లను అభినందించి వారికి రాత పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, డీపీ ఆర్ వో రషీద్, కౌన్సిలర్లు మహేష్, రాజేష్, భరత్, ఏ ఎస్ డబ్లు ఓ పరమేశ్, సింగిల్ విండో డైరెక్టర్ సంక్లాపురం మల్లేష్, దళిత సంఘాల నాయకులు మొచ్చ శరణప్ప, సూర్యకాంత్, పరిగి రమేష్ ఈశ్వరమ్మ, మహదేవ్, ఎస్సీ వసతి గృహాల వార్డెన్లు, ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ పోరాటం ఆదర్శం

## శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో)**
స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ వివక్ష రహిత సమాజం, సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ జీవితాంతం కృషి చేశారని తెలిపారు. ఆయన ఆలోచనలు, కార్యాచరణ నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. అంటరానితనం వంటి దురాచారాలు, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష పూర్తిగా నిర్మూలన అయ్యే దిశగా మనందరం కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్,



మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కార్పొరేటర్లు శరత్ రెడ్డి, సత్యం, రమేష్ నాయక్, మధుమోహన్, సీనియర్ నాయకులు నరేష్, సిద్ధిక్, అనంత రెడ్డి, ప్రభాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో క్యాన్సర్ నివారణ సాధ్యం : శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు మరికొన్ని నివారించదగిన క్యాన్సర్లను అరికట్టేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని మాజీ మంత్రి విరసనోళ్ల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై రూపొందించిన అవగాహన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన విధానం, ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగా భవిష్యత్తులో క్యాన్సర్ కేసులు పెరిగే అవకాశముందని వైద్య నిపుణులు చెబుతున్నారని పేర్కొన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా క్యాన్సర్‌ను నివారించడం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కార్పొరేటర్లు శరత్ రెడ్డి, సత్యం, రమేష్ నాయక్, మధుమోహన్, సీనియర్ నాయకులు రమేష్, సిద్ధిక్, సుధాకర్, అలాగే ఆల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు సాయి, ఉపాధ్యక్షుడు బన్నీ శివ, జనరల్ సెక్రటరీ జుట్టు శివ, సాత్విక్ రాజ్, సెక్రటరీ సేవకుల రవికాంత్ (అల్లు రవి), జాయింట్ సెక్రటరీ వెంకటేష్, విరాట్ గిరి, కిట్టు, అశోక్ ముదిరాజ్, శివరాజ్, రమేష్, రాజు, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- సామాజిక న్యాయం కోసం ఆయన ఆశయాలు కొనసాగిద్దాం
- కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి బ్యూరో)**
డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ పోరాటస్ఫూర్తిని, దళితులు మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన చేసిన సేవలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలం పద్మశాలి నాయకులకు గద్వాలలో ఘన సన్మానం

**గద్వాల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయాన్ని శ్రీశైలం ఆత్మకూరు పద్మశాలి సంఘం సభ్యులు సందర్శించిన సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికారు. అఖిల భారత శ్రీశైలం పద్మశాలి నిత్య అన్నదాన సత్రం వర్కింగ్ ప్రెసిడెంట్ జేరపు చంద్రశేఖర్, శ్రీశైలం ఆత్మకూరు పద్మశాలి కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిపాటి వెంకటేష్ కౌన్సిలర్ అలాగే గద్వాల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు నామాల శ్రీకాంత్ శాలువాతో సత్కరించి సాదరంగా స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో జేరపు చంద్రశేఖర్ తో పాటు శ్రీశైలం ఆత్మకూరు పద్మశాలి సంఘం సభ్యులు సిరిసాల కోదండపాణి, శేపూరు వెంకట గురు స్వామి, గంజి రాజశేఖర్, శేపూరి నరసింహమూర్తి, మాకం మహానంది, గుంటి వెంకటకృష్ణ, పులిపాటి వెంకట నారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా గద్వాల పద్మశాలి నాయకులు అక్కల సర్వానందం, భోగం హరికృష్ణ, కాడిగి చైతన్య, పుట్ట నరసింహులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# హ్యాపీ సండేకు మహబూబ్‌నగర్‌లో విశేష స్పందన

- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో అభివృద్ధి వేగవంతం
- యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్‌నగర్, మే 05 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగరంలోని న్యూటౌన్ చౌరస్తా వద్ద 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన "హ్యాపీ సండే" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జూన్ 2 వరకు కొనసాగుతుందని వెల్లడించారు. పట్టణంలో ప్రతి ఆదివారం ఉదయం మూడు గంటల పాటు "హ్యాపీ సండే" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పిల్లలు, పెద్దలు కలిసి యోగా, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని చెప్పారు. ఆరు నుండి అరవై సంవత్సరాల వయస్సు గల ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం విశేషమని పేర్కొన్నారు.
పట్టణ ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని, అందరూ ఒకే కుటుంబంలా కలిసిమెలిసి పాల్గొంటున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజలను అభినందించారు. హ్యాపీ సండేలో భాగంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత, కార్పొరేటర్ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)
బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సందర్భంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ టి.ఉషారాణి తెలిపారు.ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ బాబూజీ క్రమశిక్షణ,దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని,స్వేచ్ఛా సమానత్వాలు వెల్లివిరిసే నవ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నిఖిల్,డాక్టర్ అనురాధ,డాక్టర్ సాయికిరణ్,ర్సింగ్ అధికారులు అనురాధ,సునిత,భార్గవి,ఏం.ఆనంద్,చందులాల్,హరి,యాదయ్య గౌడ్, జగదీష్,రాజు,కిరణ్.సిబ్బంది నరేష్,సూపర్వైజర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అర్ధరహిత ఆరోపణలు మానుకోవాలి

- ప్రజా సమస్యల పేరుతో అర్ధరహిత విమర్శలు సరికాదు: కాంగ్రెస్ నాయకులు



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజల సమస్యలపై దీక్షలు చేయడం సహజమే కానీ, ప్రజా సమస్యల పేరుతో ఎమ్మెల్యేపై వ్యక్తిగత దూషణలు చేయడం, అర్ధరహిత ఆరోపణలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, గంధం శరవందలు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చీర్కపల్లి--గొల్లపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన గత ప్రభుత్వ కాలంలోనే వచ్చిందని, ఆ విషయం టీఆర్ఎస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో పరస్పర గౌరవం అవసరమని, వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని అన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డిని లక్ష్యంగా చేసుకుని మాట్లాడడం సరైంది కాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్‌కు అర్జీల ద్వారా రాజ్యాంగబద్ధంగా వినతులు చేయడం మంచిదని సూచించారు. స్పష్టమైన అంశాలపై మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదం చేయదని తెలిపారు. రిజర్వాయర్ ప్రాజెక్టు 2018లోనే ప్రతిపాదించబడిందని, చెన్నారం, చీర్కపల్లి, గొల్లపల్లి గ్రామాల రైతుల భూములు మునిగే అవకాశముందని గుర్తు చేశారు. అప్పట్లో టీఆర్ఎస్ నాయకులు భూముల పట్టాల విషయంలో లబ్ధి పొందిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. గతంలో ధర్నా చౌక్‌లను రద్దు చేసిన ప్రభుత్వంతో పోలిస్తే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గోడును వినేందుకు ధర్నా చౌక్‌ను పునరుద్ధరించిందని తెలిపారు. వ్యక్తిగత దూషణలను మానుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను స్వాగతించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, కౌన్సిలర్ పీతంబర్ నాయక్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జానకి రాములు, ఇర్షాద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సాగర్



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్
మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా నాయకులు ఎం కృష్ణయ్య సతీమణి పార్టీ సభ్యురాలు కామ్రేడ్ అరుణ అనారోగ్యంతో శనివారం రోజు మృతి చెందారు.అంత్య క్రియలకు రానందుకు ఆదివారం రోజు కుటుంబాన్ని పరామర్శించడానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి, ఎం రాజు, పార్టీ గ్రామ నాయకులు వి కృష్ణయ్య ,బాలగౌడ్, వెంకటస్వామి, నాగరాజు, ఈశ్వరయ్య పరామర్శించారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ-దేశ సేవకు నిబద్ధత పునరుద్ఘాటన

గద్వాల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 6న దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా నిలిచిన బీజేపీ,దేశ సేవ,క్రమశిక్షణ,జాతీయ నిబద్ధతకు ప్రతీకగా కొనసాగుతోంది.పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యకర్త తమ నివాసంపై పార్టీ జెండాను ఎగరేయాలనే కార్యక్రమంలో భాగంగా, స్థానికంగా కార్యకర్తలు తమ ఇళ్లపై జెండాలను గౌరవంగా ఎగరవేశారు.ఈ సందర్భంగా "నేషన్ ఫస్ట్"సిద్ధాంతానికి తమ అచంచల కట్టుబాటును పునరుద్ఘాటించారు.47 సంవత్సరాల పార్టీ ప్రయాణం భారత్ మాత,ప్రజాస్వామ్యం,సుశాసనం,సమగ్ర అభివృద్ధికి అంకితభావానికి నిదర్శనంగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.బూత్ స్థాయి కార్యకర్తల నుంచి జాతీయ నాయకత్వం వరకు పార్టీ బలం కేడర్,క్రమశిక్షణ, అంకితభావంలోనే ఉందని తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో,రాష్ట్ర స్థాయి నాయకుడు నితిన్ నబిన్ ఆధ్వర్యంలో పార్టీ దేశ సేవలో మరింత దృఢంగా ముందుకు సాగుతోందని తెలిపారు.అలాగే పోతుగంటి రాములు ఆశీస్సులు,ప్రేరణతో కార్యకర్తలు మరింత బాధ్యతతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.



# సరైన ఆహారం -- ఆరోగ్యానికి మార్గం

మహబూబ్‌నగర్‌లో వాకాథాన్ నిర్వహణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఏప్రిల్ 6న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఫుడ్ సేఫ్టీ శాఖ ఆధ్వర్యంలో "సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం" అనే అంశంపై వాకాథాన్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. ఆనంద్ రావు తెలిపారు. ఈ వాకాథాన్ ఉదయం 8 గంటలకు ఎస్.ఎస్.గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు కొనసాగుతుంది. సురక్షిత మరియు పోషకాహారం ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, కలెక్టర్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నారు. అంగన్వాడి వర్కర్లకు ఫుడ్ సేఫ్టీపై శిక్షణ, ఫుడ్ సేఫ్టీ ట్రైనీలకు సర్టిఫికెట్ల ప్రదానం వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు.

# మాదిగ ఆత్మీయ సన్మాన సమ్మేళనం







## మాదిగ సర్పంచులకు ఉప సర్పంచ్ లకు వార్డు మెంబర్లకు కౌన్సిలర్లకు మాదిగ ఐక్యవేదిక అధ్వారంలో మాదిగ ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం

**కొల్లాపూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**

బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ చరిత్రలో ఒక గొప్ప నాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు ప్రజలు ఆయనపై ప్రేమతో బాబు జీ అని పిలుస్తారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషిచేసిన మహానుభావుడు జయంతి సందర్భంగా, మాదిగ దళిత సర్పంచులు బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి. అక్కడి నుండి మాదిగ ఆత్మీయ సన్మాన సమ్మేళనం కార్యక్రమానికి హాజరయ్యారు. కొల్లాపూర్ నియోజక వర్గం అన్ని మండలాలలో ఆలు పార్టీల నుండి సర్పంచులుగా వాడు మెంబర్లుగా కౌన్సిలర్ గా నిలబడి గెలుపొందిన మాదిగ ప్రజాప్రతినిధులకు కొల్లాపూర్ మహబూబ్ ఫంక్షన్ హాల్ ఆవరణలో మాదిగ ఆత్మీయ సన్మాన సమ్మేళన భాగంలో మాదిగ సర్పంచులకు సన్మానం జరుపుకుంటున్న మాదిగ ఐక్యవేదిక మాదిగ ఆత్మీయ సన్మాన సమ్మేళనం బాబు జగజీవన్ రావ్ కమిటీ ఆర్గనైజేషన్ సభ్యులు అధ్వారంలో ఆదివారము రోజు మాదిగ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు కౌన్సిలర్లకు సన్మానం,భారత పార్లమెంటులో నలభై ఏళ్లష్టుపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. 1908 ఏప్రిల్ 5న బీహార్‌లోని చంద్వా గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ చిన్ననాటి నుంచే కష్టాలను ఎదుర్కొన్నారు. అణగారిన వర్గానికి చెందిన కారణంగా సమాజంలో వివక్షను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినప్పటికీ, ఆయనలో ఉన్న ధైర్యం, పట్టుదల వల్ల ఎప్పుడూ వెనుకడుగు వేయలేదుబాబుజీ చిన్నప్పటి నుంచే తెలివైన విద్యార్థిగా ప్రసిద్ధి చెందారు. ఆయన గ్రామ పాఠశాలలో చదువు ప్రారంభించి, తరువాత ఉన్నత విద్య కోసం బనారస్ హిందూ యూనివర్సిటీలో చేరారు. అక్కడ కూడా కుల వివక్షను ఎదుర్కొని తన విద్యను కొనసాగించారు. అనంతరం ఆయన యూనివర్సిటీ అఫ్ కలకత్తాలో చేరి ఉన్నత విద్యను పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే ఆయన సమాజంపై అవగాహన పెంచుకొని దేశభక్తి భావనలు బలపరుచుకున్నారు.

మహాత్మాగాంధీ ప్రభావంతో స్వాతంత్ర్య ఉద్యమంలో చేరారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేశారు. తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలను చైతన్యపరిచారు. అణగారిన వర్గాల సమస్యలను స్వాతంత్ర్య పోరాటంతో కలిపి ముందుకు తీసుకెళ్లడం ఆయన ప్రత్యేకత. సమానత్వం న్యాయం కోసం ఆయన నిరంతరం పోరాటం చేశారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బాబు జగ్జీవన్ రామ్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన అనేక ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. కార్మిక శాఖ, రవాణా కమ్యూనికేషన్ శాఖ ఆహార, వ్యవసాయ శాఖ రక్షణశాఖ మంత్రిగా సేవలందించారు. ఈ పదవుల్లో పనిచేసేటప్పుడు ఆయన ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటికి పరిష్కారాలు కనుగొనే ప్రయత్నం చేశారు. 1971లో జరిగిన ఇండో–పాకిస్తాన్ వార్ సమయంలో 1971 సమయంలో బాబుజీ రక్షణ మంత్రిగా ఉన్నారు. ఈ యుద్ధంలో భారతదేశం విజయం సాధించడంలో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సైన్యానికి ధైర్యం నింపుతూ దేశ రక్షణలో పాల్గొన్నారు.

1977–1979 కాలంలో భారత దేశ ఉప ప్రధానిగా సేవలందించారు. తరువాత మొరార్జీ దేశారు నాయకత్వంలోని ప్రభుత్వంలో ఉప ప్రధానిగా పనిచేశారు. ఈ కాలంలో దేశంలో 'అత్యవసర'పరిస్థితి అనంతరం ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం చాలా ముఖ్యమైన పని. బాబుజీ ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహించారు. ప్రభుత్వ వ్యవస్థను బలపరచడంలో ఆయన కృషి ఎంతో గొప్పది. బాబుజీ సామాజిక సేవ, దళితుల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేశారు. సమాన హక్కులు, విద్య, ఉపాధి అవకాశాల కోసం పోరాడారు. అణగారిన వర్గాలకు ప్రోత్సాహమిచ్చి సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు కృషి చేశారు. ఆయన నాయకత్వం వల్ల దళితులు, వెనుకబడిన వర్గాలకు కొత్త ఆశలు కలిగాయి. ఆయన్ను సామాజిక సంస్కర్తగా కూడా భావిస్తారు.

కష్టపడి పనిచేయడం, ధైర్యం,పట్టుదల, సమానత్వ భావన, సేవా దృక్పథం నిజాయితీ గల లక్షణాలు ఆయన్ను ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిపాయి. బాబుజీ 1986 జూలై 6న మరణించారు. ఆయన మరణం భారతదేశానికి పెద్దలోటు. అయినప్పటికీ, ఆయన చేసిన సేవలు, ఆలోచనలు నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా ఉన్నాయి. ఆయన జీవితం మనకు కష్టపడితే ఏదైనా సాధ్యమని, సమాజానికి సేవ చేయడం గొప్ప ధర్మమని నేర్పుతుంది. ఈ సందర్భంగా బాబూజీని స్మరించుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత. కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ మాదిగ జాతి దళిత సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు కౌన్సిలర్లు దళిత జాతి వారసులు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**

బిజినపల్లి మండల కేంద్రంలోని పి.ఎ.సీ.ఎస్ వద్దపి.ఎ.సీ.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యేడాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సరైన ధరలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు మరింత బలోపేతం వుతుందన్నారు.ఈకార్యక్రమంలో రైతులు,ప్రతి నిధులు,అది.కారులు హాజరయ్యారు.అనంతరం బిజినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లుఅర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మండల అధ్యక్షుడు మిద్దె రాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాల్యనాయక్,మాజీ సర్పంచ్ తిరుపతయ్య,విండో మాజీ చైర్మన్ వెంకటస్వామి,డైరెక్టర్లు,రైతులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : 05 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ,వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పట్టణ ప్రజలకునిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల 10వ,వార్డ్ పరిధిలోని ప్రజలకు విద్యుత్ ఒత్తిడి తగ్గి మెరుగైన విద్యుత్ సరఫరారెడ్డి ఆవుతుందన్నారు.ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు వార్డు ప్రజలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర ,వైస్ చైర్మన్ బాదం రమేష్,కౌన్సిలర్ నిజాం,ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల కారణంగా నేడు విద్యుత్ అంతరాయం

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ 33/11 ఖ౦ సబ్ టేషన్ ఐపీడీఎస్ పరిధిలో ఉ :10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నాగర్కర్నూల్ టౌన్ లో బస్ డిపో వెనకాల ఉన్న 33/11ఖ౦ సబ్ స్టేషన్ ఐపీడీఎస్ కు సంబంధించిన 11ఖ౦ నాగనూల్ ఫీడర్ మీదుగా లైన్ మరమ్మత్తుల కారణంగా ఆ ఫీడర్ మీదుగా ఉన్న ప్రాంతాలలో మరియు బస్ డిపో ఎదురుగా ఉన్న భగీరథ కాలనీ మరియు నాగనూల్ మరియు ఆ గ్రామానికి కు వెళ్లే రోడ్ ఇరువైపుల మరియు శ్రీపూర్ గ్రామానికి కు వెళ్లే రోడ్ కు ఇరువైపుల ఎస్సార్ పెట్రోల్ బంక్ వరకు పవర్ సప్లై లో అంతరాయం ఉంటుందని పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ ఏ.ఈ మాన్య నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.

# టూరిజం అభివృద్ధిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ

### జిల్లా పర్యటన శాఖ అధికారి కల్వరాల నరసింహ



కొల్లాపూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న సోమశిల గ్రామంలో కృష్ణా నది తీరాన టూరిజం అభివృద్ధి దగ్గర ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పర్యట శాఖ అధికారి కల్వరాల నరసింహ. సోమశిలలో టూరిజం అభివృద్ధిని అడ్డుకుంటున్న టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నేతలు వాట్సప్ లో చేస్తున్న ఆరోపణల పైన మాట్లాడుతున్న టూరిజం పర్యటక శాఖ నాగర్ కర్నూల్ జిల్లా అధికారి కల్వరాల్ల నరసింహ.

దళితులపై కపట ప్రేమ ప్రదర్శిస్తూ టూరిజం అభివృద్ధిని అడ్డుకుంటున్న జంట దోస్తులు భిరం హర్షవర్ధన్ రెడ్డి,ఎల్లేని సుధాకర్ రావు గార్లకు గత అయిదు సంవత్సరాలలో చేసిన అరాచక దోపిడీ అప్పుడే మర్చిపోయారా?
పర్యాటక శాఖ మంత్రి జూపల్లి దేశ వ్యాప్తంగా సోమశిల కు పర్యాటకంగా ప్రఖ్యాతి తీసుకురావాలనే సంకల్పంతో హెలి టూరిజం సేవలు పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనతో హెలిప్యాడ్ నిర్మాణం చేపడుతూ ఉంటే మీరు అక్రమ పద్ధతిలో కొనుగోలు చేసిన ఆ భూమికి సంబంధం లేని అమాయక రైతులను రెచ్చగొట్టి మీ యొక్క స్వార్థ రాజకీయాల కోసం హెలి టూరిజం పనులను నిలిపి వేసే ప్రయత్నం చేస్తున్నారు.స్థానిక ఎమ్మార్వో ఇక్కడ మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది అని కొల్లాపూర్ ఎమ్మార్వో ఆర్.బి.ఈ.ఈ కి రిపోర్ట్ కూడా చేయడం జరిగింది. ఆ మూడు ఎకరాల పక్కన దళితుల భూములు ఉన్నాయి అని ఎమ్మార్వో గారు చెప్పగా మంత్రిగారు మూడు ఎకరాల పక్కన దళితుల భూములు ఉంటే ఆ స్థలం అవసరం లేదు అని పక్కన ఉన్న ఇతర స్థలంలో మాత్రమే ఒక ఎకరం ల్యాండ్ హెలిప్యాడ్ నిర్మాణ కొరకు సరిపోతుంది అని మంత్రిగారు తెలియజేశారు. ఆ ఎకరం భూమిలో ప్రస్తుతం దళితులు ఎవరూ లేరు.
దళితుల భూములు లాక్కున్నరని గగ్గోలు పెడుతున్న సుధాకర్ రావు గారు ప్రభుత్వ భూములు ఎవరికీ అమ్మకూడదు. ఎవరు కొనకూడదు అనే ఆలోచన మరిచారా?
సుధాకర్ రావు అంటే అభివృద్ధి అని చెప్పుకుంటున్న సుధాకర్ రావు గారికి అభివృద్ధి అంటే జాతీయ రహదారి వస్తుందనే ముందస్తు ఆలోచనతో దళితుల భూములు తక్కువ ధరకు కొనుగోలు చేయడమేనా.ఒక జాతీయ పార్టీకి జిల్లా అధ్యక్షుడీగా, రెండు సార్లు నియోజకవర్గ మీూా గా పోటీ చేసిన మీకు దళితుల నుంచి ప్రభుత్వ భూములు కొనుగోలు చేయకూడదు అనే ఆలోచన లేదా.జాతీయ రహదారి వస్తుందనే ఆలోచనతో ఎక్కడ పడితే అక్కడ అడ్డగోలుగా అసైన్మెంట్ భూములు కొనుగోలు చేసిన మీరు అభివృద్ధి కి మారుపేరు అని చెప్పుకోవడం హాస్యాస్పదం.చట్టం గురించి నేడు మాట్లాడుతున్న సుధాకర్ రావు గారికి గత ఐదు సంవత్సరాలు చట్టం అప్పటి ఎమ్మెల్యే గారికి చుట్టంగా మారినప్పుడు దళితులు గుర్తుకురాలేదా?
సింగోటం గ్రామంలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పేరు మీద ఐదు లక్షల పెండింగ్ బిల్స్ ఉన్నాయని పార్టీ మారి ప్రభుత్వం నుంచి 26 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అప్పన్నంగా మీ సహచరుడు బీరం హర్షవర్ధన్ రెడ్డి కాజేసినప్పుడు మీకు చట్టం గుర్తుకు రాలేదా సుధాకర్ రావు.
మీ మిత్రుడు బీరం హర్షవర్ధన్ రెడ్డి మొలచింతలపల్లి గ్రామంలో ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన గ్రామ సర్పంచ్ కొమ్ము రాజు గారిని మరియు, 24 మంది ప్రజలను రాజకీయ కక్ష్య లో భాగంగా అన్యాయంగా అక్రమ కేసులలో ఇరికించి 29 రోజులు గ్రామాన్ని వదిలి వెళ్లిపోయేలా చేసినప్పుడు చట్టం మీకు గుర్తుకు రాలేదా సుధాకర్ రావు.
కల్వకోలు గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో నాడు గిరిజన జాతి బిడ్డలైన హనుమంతు నాయక్, గోపి నాయక్, శంకర్ నాయక్ ల గారిని మీ సహచరుడు బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్యాయంగా చిత్రహింసలు పెట్టించి వారిపై హత్యయత్నం కేసులు పెట్టించి గిరిజన జాతి నాయకులను అవమానించినప్పుడు మీరు మాట్లాడుతున్న చట్టం ఎక్కడ పోయింది సుధాకర్ రావు.
సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నామని చదువుకున్న మాలాంటి యువకులపై అక్రమ కేసులు పెట్టించి, రౌడీషీట్లు ఓపెన్ చేయించి దుర్మార్గపు చర్యలకు మీ సహచరుడు బీరం హర్షవర్ధన్ రెడ్డి రాక్షసహింసకు పాల్పడినప్పుడు మీరు మాట్లాడుతున్న చట్టం గుర్తుకు రాలేదా సుధాకర్ రావు.సోమశిల గ్రామంలో ప్రభుత్వ భూమిని దళితులకు ఇవ్వకుండా ఆర్థికంగా కోటీశ్వరుడు అయినటువంటి వ్యక్తికి రెండు ఎకరాల స్థలం మీ సహచరుడు బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు అప్పనంగా కట్టబెట్టి నాలుగు అంతస్తుల బిల్డింగ్ కట్టించినప్పుడు మీకు చట్టం గుర్తుకు రాలేదా సుధాకర్ రావు.
2018 లో జూపల్లి గారు ఓటమి చెందిన తర్వాత 1600 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పటి ఆర్డీవో గారికి , కొల్లాపూర్ రాజా గారితో దరఖాస్తు ఇప్పించి బీరం ఎకరానికి ఐదు లక్షలు చొప్పున మొత్తం 1600 ఎకరాలకు 80 కోట్ల రూపాయలు బేరాలు మాట్లాడుకుని వారితో ఒప్పందం కుదుర్చుకుని రాజా గారి నుంచి కడప వాళ్లకు అప్పనంగా కట్టబెట్టింది మీ ఇద్దరూ కాదా బీరం హర్షవర్ధన్ రెడ్డి , మరియు ఎల్లేని సుధాకర్ రావు. కానీ మీలాంటి దుర్మార్గమైనటువంటి పనులకు మంత్రి జూపల్లి పాల్పడకుండా ఆ భూమిని తిరిగి ప్రభుత్వానికి అప్పగించి ఒక టూరిజం స్పాట్ గా చేయాలని తిరిగి ఆ భూమిని ప్రభుత్వానికి అప్పగించడం జరుగుతుంది. మీలాగా అక్రమాలకు, అవినీతికి పాల్పడకుండా మంత్రి జూపల్లి ప్రజా సంక్షేమం గురించి ఆలోచించి వందల ఎకరాలు కబ్జాకు గురైన భూమిని ప్రభుత్వానికి అప్పగించిన ప్రజానాయకుడు జూపల్లి అలాంటి నాయకుడిపై మీలాంటి వాళ్ళ మాట్లాడేది. మీలాంటి వాళ్ల విమర్శలు సూర్యుడు పై ఉమ్మేస్తే అది మన పైన పడుతుందని ఆలోచించుకొని మాట్లాడాలి.

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసింది మంత్రి జూపల్లి గారు కాదా

2014లో మంత్రి జూపల్లి గారు మంత్రిగా ఉన్నప్పుడే సోమశిల గ్రామాన్ని పర్యాటక రంగంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత వారిదే. గత ప్రభుత్వాలలో పర్యాటక శాఖ అంటే ఏదో తూతూ మంత్రంగా సాగిపోయేది. కానీ ఈ ప్రజా ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా తెలంగాణ పర్యాటకరంగానికి ఉన్నత స్థాయిని తీసుకొచ్చినటువంటి నాయకుడు మంత్రి జూపల్లి.టూరిజం అభివృద్ధిలో భాగంగా సింగోటం శ్రీవారి సముద్రం చెరువు కట్టను అభివృద్ధి చేసింది జూపల్లి. అదేవిధంగా మంత్రి జూపల్లి గారి కృషితోనే 47.44 కోట్ల రూపాయలతో మల్లేశ్వరం ఐలాండ్ లో 30 కాటేజి ల నిర్మాణం జరుగుతున్నది. ఇది జూపల్లి గారు చేస్తున్న అభివృద్ధి కాదా.
కొల్లాపూర్ లో ఉన్నటువంటి జఫార్ మైదానం స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్ లు వేస్తే తిరిగి ఆ భూమిని విడిపించి స్టేడియం కట్టించిన చరిత్ర జూపల్లి గారిది కాదా. కొల్లాపూర్ లో ఉన్నటువంటి పీజీ కాలేజీ స్థలాన్ని కబ్జా చేస్తే ఆ స్థలాన్ని విడిపించి పీజీ కాలేజ్ కట్టించింది జూపల్లి గారు కాదా. కొల్లాపూర్ లో ప్రస్తుతం ఉన్న డిగ్రీ కాలేజ్ స్థలం ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉంటే వారితో మాట్లాడి ఆ కళాశాల ప్రిన్సిపాల్ గారి పేరు మీద స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి కొల్లాపూర్ లో డిగ్రీ కాలేజ్ కట్టించింది మంత్రి జూపల్లి కాదా.బీరం హర్షవర్ధన్ రెడ్డి మరియు ఏల్లేని సుధాకర్ రావు ఇద్దరు సహచరులు తలకిందులుగా తప్పస్సు చేసిన మంత్రి జూపల్లి మీద కనీసం వేలెత్తి కూడా చూపించలేరు.1999 నుంచి 2018 వరకు ఏకధాటిగా కొల్లాపూర్ ఎమ్మెల్యేగా 19 సంవత్సరాలు మంత్రి జూపల్లి ప్రజల ఆశలకు అనుగుణంగా నిబద్ధత, నిజాయితీతో పనిచేశారు కాబట్టే ఒక్క పర్యాయం మీరు చెప్పిన మోసపు హామీలను ప్రజలు నమ్మి జూపల్లిని ఓడించినందుకు ప్రజలు మరల పునరాలోచించుకుని మళ్ళీ 30 వేల మెజార్టీతో మంత్రి జూపల్లిని గెలిపించి మీకు మరియు మీ సహచరుడికి ప్రజలు బుద్ధి చెప్పి మళ్లీ కొల్లాపూర్ నుంచి జూపల్లి ని శాసనసభకు పంపించి ఈ రాష్ట్రానికి మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించారు. కాబట్టి మంత్రి జూపల్లి మీద విమర్శలు చేసే ముందు గత ఐదు సంవత్సరాలలో మనం చేసిన అక్రమాలు, ఆరాచక పాలన ఏంటో మరలా ఒకసారి గుర్తు చేసుకుని ఆత్మ పరిశీలన చేసుకోగలరని కోరుతున్నాం. నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటకశాఖ అధికారి కలవరాల నరసింహ.

## జిల్లా ఆసుపత్రిలో రోగి సాహయకులలకు అన్నప్రసాద పంపిణీ

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)**



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో నిత్యం జరిగే సత్యసాయి అన్న ప్రసాద పంపిణీలో భాగంగా ఆదివారం హకిం మురళి కుటుంబ సభ్యులు హకీమ్ రాజు అన్నప్రసాదపంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యంవందలాది రోగులు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సమయానికి భోజనం లేక ఇబ్బంది పడుతున్నారని రోగి సహాయకులకు సత్యసాయి అన్న ప్రసాద ట్రస్ట్ అందిస్తున్న నిత్యాన్న భోజనం రోగి సహాయకులకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఆస్పత్రిలో ప్రతిరోజు మ:12:30 గంటలకు రోగి సహాయకులకు అన్నదానం చేస్తున్నామని తెలిపారు.ఈ ప్రాంతంలో ఎవరైనా జన్మదినోత్సవం,వివాహ దినోత్సవం,పుట్టిన రోజు ఇతర వేడుకల సందర్భంగా,ఇతరుల పేరిట అన్న ప్రసాద పంపిణీ చేయవలసినవారు వస్తురూపేనా,ధన రూపేనా అందించవలసిన దాతలు నేరుగా లేదా 9441303182లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ,ఇరవింటి బాలయ్య,సాయి ప్రకాష్,మిడిదొడ్డి లక్ష్మణ్,ఆసుపత్రి హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ తాళ్ల యాదగిరి,సాయి సేవాదళ్, మహిళలు పాల్గొన్నారు.

## నర్వలో జగజీవన్ రామ్ జయంతి

నర్వ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద చౌరస్తాలో దేశ ఉప ప్రధానిగా, రక్షణ శాఖ బాధ్యతలు చేపట్టి బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాలను దళిత సంఘ నాయకులు ఆదివారము ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల గుడిసె వెంకటయ్య, ఉప సర్పంచ్ దండు అజయ్, నాయకులు దండు అయ్యప్ప కురుమూర్తి, ఆయన యాదవ్, చంద్రయ్య, పుత్రసేన, తదితరులు పాల్గొన్నారు



## సామాజిక న్యాయం కోసం పోరాడిన నేతకు నివాళి

అలంపూర్,ఎర్రవల్లి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 05:10 వ బెటాలియన్‌లో బాబు జగ్జీవన్ రావు జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం అసిస్టెంట్ కమాండెంట్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రావు దేశ అభివృద్ధికి సామాజిక సమానత్వానికి చేసిన సేవలను వివరించారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ, సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని ప్రతి ఒక్కరూ సంకల్పించుకోవాలని సూచించారు.వారి జీవిత స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నిజాయితీగా,నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధర్మారావు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# నవభారత నిర్మత సామాజిక న్యాయ పోరాటయోధుడు బాబు జగజీవన్ రాం

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**కొల్లాపూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ముందర ఉన్న బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలో సమర్పించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. అక్కడి నుండి ఆర్డిఓ కార్యాలయం కాంపౌండ్ ఆవరణలో సోమశిల లో ఏర్పాటు చేస్తున్న హెల్ప్ పాడ్ స్థలం అంశం పైన ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.



కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం లో ఆర్డిఓ ఆఫీస్ ఆవరణలో ఆదివారం రోజు బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ. కొల్లాపూర్ కు హెలికాప్టర్లు కాకపోతే ఏరో ద్రాం ను తెచ్చుకోండి కొల్లాపూర్ అభివృద్ధి దృష్ట్యా ఆల్వేస్ వెల్కమ్ చెప్తామని ఆయన అన్నారు. అయితే అభివృద్ధి పేరుతో ఆదరా బాదరాగా ఎలాంటి ముందస్తు ప్రకటనలు లేకుండా సోమశిల లో హేలిపాడ్ నిర్మాణం కొరకు దళితల భూములను పేదవారి భూములను గుంజు కోవడం ను తాము వ్యతిరేకిస్తామని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో విచిత్రమైన పాలన ఒక వ్యక్తి తన స్వార్థం కొరకు కొనసాగిస్తున్న అప్రజా స్వామిక పద్ధతుల వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుష్ట పరిపాలన కొనసాగుతుందని ఆయన పరోక్షం గా కొల్లాపూర్ శాసనసభ్యులు, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ను విమర్శించారు.కొల్లాపూర్ మండలం సోమశిల లో హేలిపాడు నిర్మాణం కొరకు దళితుల భూములను గుంజుకోవడం తెలిసి బాధితులను పరామర్శించడానికి తాము వెళుతుంటే పోలీసులు తమను వెళ్లకుండా చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నియంత పాలన ను తెలియజేస్తుందని హర్షవర్ధన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుతం సోమశిల లో హె లి పాడ్ నిర్మాణము కొరకు దళిత రైతుల నుండి పేద రైతుల నుండి బలవంతం గా భూములు గుంజుకోవడం ఇదేక్కడి న్యాయం అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ను ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ అవసరాలకు భూములు అవసరం ఉంటే తీసుకోవచ్చు కానీ అందుకు ప్రత్యామ్నాయం గా నష్టపోతున్న వారికి ఇతర ప్రాంతాలలో భూములు చూపించాలని అలాంటివేవీ చేయకుండా ముందస్తు ప్రకటనలు విడుదల చేయకుండా భూముల రైతులకు సమాచారం ఇవ్వకుండా బలవంతం గా భూములు గుంజుకోవడం ఇదెక్కడి న్యాయం అంటూ ఆయన కలెక్టర్ ను ప్రశ్నించారు. ప్రస్తుతం సోమశిల లో నిర్మించనున్న హేలీ ప్యాడ్ నిర్మాణం కు ఫీజుబులిటీ ఉందా .? ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే అందుకు ప్రత్యామ్నాయము ఏమున్నది అని దీనిని కలెక్టర్ టెక్నికల్ గా నిపుణులతో పరిశీలించా..? అని హర్షవర్ధన్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ను ప్రశ్నించారు. అధికారులు ప్రభుత్వాలు ఏవున్నా ప్రజల అవసరాల కొరకు ప్రజల కొరకు కృషి చేయాలి..! విధులు నిర్వహించాలి అంతే తప్ప అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి ప్రజలను వేధిస్తే రాబోయే కాలం లో అట్టి అధికారులు కష్టాల పాలవుతారని దీనిని అధికారులు గుర్తించు కో(వాల)ని చట్ట పరిధిలో అధికారులు తమ విధులు నిర్వహించాలే తప్ప ప్రజలను వేధించవద్దని హర్షవర్ధన్ రెడ్డి ప్రభుత్వాధికారులను పోలీసుల నిర్బంధాలను దుయ్య బడుతూ అధికారులను పోలీసులను హెచ్చరించారు.సోమశిల లో హేలిపాడు నిర్మాణం కొరకు పేదల దళితుల భూములు గుంజుకుంటూ వారికి అన్యాయం చేస్తున్న ప్రజా ప్రతినిధి తన పద్ధతులు మార్చుకోవాలని ప్రభుత్వ స్థలాలలో హే లిపాడులను నిర్మించుకోవాలని హెలి టూరిజను అభివృద్ధి చేసుకోవాలని అంతే తప్ప తమ స్వార్థం కొరకు పేదల పొట్ట కొడుతూ బలవంతం గా భూములు గుంజుకుంటామంటే తాము చూస్తూ ఊరుకోమని పేదల పక్షాన బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉండి బాధితులకు న్యాయం జరిగే వరకూ న్యాయస్థానాలలో పోరాటాలు చేస్తామని స్వార్థము తో వ్యవహరిస్తు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ జిల్లాలో దుష్ట నియంత పాలన కొనసాగిస్తున్న వ్యక్తులకు వ్యతిరేకం గా పోరాటం చేయవలసి వస్తుందని బీరం హర్షవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి నేత హౌస్ అరెస్టు



**కొల్లాపూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**

భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు ను పోలీసులు ముందస్తు హౌస్ అరెస్టులు చేశారు. 54 సర్వే నెంబరు గల భూమి విషయం పైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో బిజెపి పార్టీ కార్యాలయంలో మాట్లాడడానికి వస్తున్న భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకరావును, ఆదివారం రోజు కొల్లాపూర్ పట్టణ చివరలో సింగోటం క్రాస్ రోడ్డు వద్ద నాగర్ కర్నూల్ జిల్లా డిఎస్పి బుర్ర శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు. బిజెపి నేత సుధాకర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ నేత ను పోలీసులు హౌస్ అరెస్టు. కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న సోమశిల గ్రామంలో కృష్ణా నది చుట్టుముట్టు పక్కల ఉన్న ప్రకృతి అందాలను పర్యాటక టూరిస్ట్ లు తిలకించడానికి సోమశిల ప్రాంతానికి చేరుటకు, తెలంగాణ రాష్ట్ర పర్యటక టూరిజం శాఖ సౌజన్యంతో ఈనెల 9వ తేదీన ప్రపంచంలో నలుమూలల నుండి వస్తున్న టూరిస్టులు రాష్ట్రాల నుండి వస్తున్న టూరిస్ట్ లు పర్యాటకుల కోసం ఏర్పాటు చేస్తున్న హెల్ప్ పాడ్ స్థలం, సోమశిల గ్రామంలో సర్వే నెంబర్ 54 లో కృష్ణానది తీరాన ఉన్న పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు, పర్యటకుల కోసం సుమారు మూడు ఎకరాల స్థలాన్ని మంత్రి మంత్రి జూపల్లి శుక్రవారం రోజు పరిశీలించారు. అట్టి భూమి విషయం పైన సోమశిల లో 54 సర్వే నెంబర్ భూమిని అసైన్మెంట్ భూములను ఎస్సీల దగ్గర నుండి బిజెపి నేత ఎల్లేని సుధాకర్ తో పాటు పలువురు కొలిగేలు చేసినట్లు తెలిసింది. ఇట్టి భూములో టూరిజం పర్యటక అభివృద్ధి సంక్షేమం కొరకు హెల్ప్ ప్యాడ్ ఏర్పాటు చేస్తున్నట్లు పర్యటక టూరిజం శాఖ వివరించారు. ఇట్టి భూమి స్థలాన్ని బిజెపి నేతలు అడ్డుకుంటారని ముందస్తు జాగ్రత్త పోలీస్ శాఖ వెంటనే బిజెపి నేతను హౌస్ అరెస్ట్ చేశారు, సోమశిల కు వెళ్లే దారిలో మల్లేశ్వరం క్రాస్ రోడ్ వద్ద పోలీస్ చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. సోమశిలకు కొత్తవారిని పోలీసులు అనుమతించడం లేదు, ఒకవేళ గ్రామస్తులయితే వారిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే గ్రామంలోని పోలీసులు అనుమతులు ఇస్తున్నారు. ఇట్టి వార్త కథనము మళ్లీ బిజెపి నేతలు చర్చలు జరిపిన తర్వాత భాగంలో వార్త ఉంటుంది అని బిజెపి నేతలు వివరించారు. కార్యక్రమంలో. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కేతూరి నారాయణ జిల్లా నాయకులు తాలుక నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువత సన్మార్గంలో నడిచేందుకు క్రీడలు ఉత్తమ మార్గం

## యువతకు ప్రేరణగా నిలిచిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, (బాలానగర్) ఏప్రిల్ 05, ప్రజా జ్యోతి**

బాలానగర్ మండల కేంద్రం క్రీడా ఉత్సాహంతో కళకళలాడింది. “మన బాలానగర్, రాజాపూర్ క్రికెట్ లీగ్” బహుమతుల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడగా, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభ తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విజేత జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేసి క్రీడాకారుల ప్రతిభను ప్రశంసించారు. యువత క్రీడలను కేవలం వినోదంగా కాకుండా జీవితాన్ని మలిచే సాధనంగా భావించి కృషి చేయాలని ఆయన సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, యువత సన్మార్గంలో నడిచేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, క్రమశిక్షణ, జట్టు భావన, మానసిక స్థైర్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఉత్తమ




మార్గమని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, యువతకు మరిన్ని అవకాశాలు కల్పిస్తోందని ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇస్తూ, క్రీడల ద్వారా రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని యువతను ప్రోత్సహించారు.

# ఎండలకు చెక్ చలివేంద్రంను ప్రారంభం చేసిన ఎస్ఐ శ్రీకాంత్

**గద్వాల (ప్రజా జ్యోతి)**

సంగాల మాజీ సర్పంచ్ అయ్యపు రెడ్డి చైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గద్వాల జిల్లా అయినా సతీమణి కీర్తిశేషులు పార్వతమ్మ జ్ఞాపకార్ధంగా గ్రామ సర్పంచ్ రాజశేఖర్ చలివేంద్రమును ఏర్పాటు చేయగా చలివేంద్రమును ప్రారంభించిన గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ అనంతరం ఎస్సైమాట్లాడుతూ,చలివేంద్రాలతో బాటసారుల దాహార్తి తీరుతుందని ఎండలు అత్యధికంగా ఉండడంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు



చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని తెలిపారు.ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంగాల గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య,సంగాల చెట్టుకింది శివప్రసాద్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,రమేష్, గ్రామ పెద్దలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

